యాసిడ్ కలిపిన నీరు తాగిన విద్యార్థిని

జనగామ ఏరియా దవాఖానలో చికిత్స అందించి తల్లికి అప్పగింత

తరిగొప్పుల, జూలై 8 : గుర్తు తెలియని వ్యక్తులు యాసిడ్ కలిపిన నీరు తాగిన విద్యార్థిని స్వల్ప అస్వస్థతకు గురైంది. ఈ ఘటన జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం చోటు చేసుకుంది. బాధిత విద్యార్థి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి ఇందు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. ఆదివారం సాయంత్రం ఆటలు ఆడిన అనంతరం తన వాటర్ బాటిల్‌లో ఉన్న నీటిని తాగింది. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తులు ఆ బాటిల్‌లో బాత్‌రూంలో వినియోగించే యాసిడ్‌ను కలిపారు. నీటిలో యాసిడ్ కలిపినట్లు గుర్తించిన ఇందు పాఠశాల ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేసింది. అప్పటికే ఆమె స్వల్ప అస్వస్థతకు గురికావడంతో మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు, అక్కడి నుంచి జనగామ ఏరియా దవాఖానకు తీసుకవెళ్లి చికిత్స అందించారు. ఈ విషయాన్ని విద్యార్థిని తల్లికి తెలిపి ఆమెకు అప్పగించారు. తమ కూతురుకు మిగతా విద్యార్థులతో ఎలాంటి గొడవలు లేవని తల్లి తెలిపింది. ఘటనకు కారకులైన వారితో పాటు పాఠశాల ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లి కోరారు.

కుటుంబ కలహాలతో ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 8 : మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి మధు(35) కుటుంబ కలహాలతో సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మధుకు మూడేళ్ల క్రితం హనుమకొండ మండలం తరాలపల్లికి చెందిన రమతో వివాహం కాగా, ఇంట్లో తరుచూ గొడవలు జరిగేవి. దీంతో 15 రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తాగుడుకు బానిసైన మధు భార్య రావడం లేదని మనో వేదనకు గురై సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

షాపులో తనిఖీ చేస్తున్న సూర్యప్రకాశ్

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

దేవరుప్పుల, జూలై 8 : పిల్లలతో షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీల్లో పనిచేయించడం చట్టరీత్యానేరమని, ఈ వ్యవస్థను రూపుమాపడంలో అందరి సహకారం అవసరమని జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ సూర్యప్రకాశ్ అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆపరేషన్ ముస్కాన్ –ఎక్స్‌లో భాగంగా మెకానిక్ షాపులు, హోటళ్లు, బట్టల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలలను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికెట్స్ పోయినవి

★కరుణాకర్ పెద్ది, S/o. దివంగత వెంకటయ్య, వ: 47 సం.లు, మొత్కులగూడెం (V), జమ్మికుంట (M), కరీంనగర్ (D), అనునేను తేది: 9-6-2024, ఆదివారం రోజు ఉ. 11:00 గం.లకు కాజీపేట్ నుండి హనుమకొండ బస్టాండ్‌కి ఆటోలో వెళుతున్న క్రమంలో నా బ్యాగులో ఉన్న నా యొక్క పోస్టు గ్రాడ్యుయేట్‌కి సంబంధించిన TC and Bonafide సర్టిఫికెట్స్ మిస్ అయ్యాయి. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నెం. 8886611112 కి కాల్ చేయండి.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

గ్రీవెన్స్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ(నమస్తే తెలంగాణ), జూలై 8 : ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులకు అధికారులు సకాలంలో స్పందించి, పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో కలిసి ప్రజావాణిలో ఆయన దరఖాస్తులను స్వీకరించారు. దేవరుప్పుల మండలం రామరాజుపల్లికి చెందిన మొగుల్ల మాధవరెడ్డి తన వ్యవసాయ బోరు పక్కనే వాల్టా చట్టం అతిక్రమిస్తూ బోరు వేస్తున్న బండి వెంకటయ్యపై ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి బాలమణి తనకు సర్వేనెంబర్ 32లో 5.20 ఎకరాల భూమి విక్రయించగా, మిగిలిన భూమికి కుక్కల కిష్టయ్య, రాములు నకిలీ పత్రాలు సృష్టించి, కబ్జా చేసి విక్రయించారని ఫిర్యాదు చేశారు. పాలకుర్తి మండలం చెన్నూరుకు చెందిన గునిగంటి వెంకటేశ్వరరావు కాలువ కింద మినహాయించుకున్న 148/2 సర్వే నెంబర్లలోని 38 గుంటలు భూమి విషయంలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లుకు దివ్యాంగురాలు సత్తు లలిత 771/బి, 697 సర్వే నెంబర్లలో 5 ఎకరాల భూమిని కుటుంబ సభ్యులు పంచుకున్నందున ధరణిలో నమోదు చే యించాలని విజ్ఞప్తి చేశారు. లింగాలఘనపూర్ మండలం బండ్లగూడేనికి చెందిన చిర్ర యాదవరెడ్డి తన 9 ఎకరాల భూమి కి రైతుబంధు, ప్రధానమంత్రి కిసాన్ పథకం అందించాలని కోరారు. ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్డీఏ పీడీ మొగులప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చీటకోడూరు బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ కరుణాకర్ తదితరులు

చీటకోడూర్ వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

చీటకోడుర్ వాగు మీద బ్రిడ్జితోపాటు మరిగడి–గానుగుపహాడ్ లింక్ రోడ్డు నిర్మించాలని చీటకోడూరు బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్ కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిక్కుడు వెంకటేశ్, చెరుకూరి మౌనిక, సంపత్ యాదవ్, చామకూర చిరంజీవి, కర్రె కమలాకర్, కేకేఆర్, యాసారపు ప్రవీణ్, మన్నె కార్తీక్, రావుల రాజేశ్ గౌడ్, ఇరుగు రామకృష్ణ, నాగారపు ప్రవీణ్, కర్రే వంశీ, కంతి సందీప్ పాల్గొన్నారు.

శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో గ్రీవెన్స్ దరఖాస్తులు, సీఎం గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ కార్యాలయాల్లో శానిటేషన్, ధరణి, రిజిస్ట్రేషన్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షాకాలం కావడంతో రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని, రిజిస్ట్రేషన్లు జాప్యం లేకుండా జరగాలని సోడల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల అడ్మిషన్స్ కౌన్సెలింగ్ జరుగుతున్నందున ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయాలన్నారు. బచ్చన్నపేట, జనగామ, లింగాలఘనపూర్, రఘునాథపల్లి, పాలకుర్తి మండలాలకు చెందిన దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన విజ్ఞప్తులకు కూడా ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలన్నారు.

నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని పెంచాలి..

నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించడానికి నూతన ఆవిష్కరణల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల 2 నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన 4 ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు ఆగస్టు 3 లోపు పంపించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, డీఈవో రాము, ఈడీఎం దుర్గారావు, డీపీఆర్‌వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీచర్లు మార్గదర్శకులు కావాలి..

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల విద్యా కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఈవో రాము అధ్యక్షతన విద్య వార్షిక ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పీజీ హెడ్మాస్టర్లు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు పాల్గొనగా కలెక్టర్ మాట్లాడారు. టీచర్లు సమయపాలన పాటించాలని, విద్యా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని విద్యను పటిష్ట పరచాలన్నారు. విద్యార్థుల ప్రతిభ పాటవాలను పెంపొందించేందుకు ఏ బీ సీ విభాగాలుగా విభజించాలన్నారు. 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు క్లాస్ టీచర్ కృషి చేయాలని, ఇందుకు హెచ్ఎం బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ సబ్జెక్టుల వారీగా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలచాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని

కామన్ సర్వీస్ సెంటర్లుగా పీఏసీఎస్‌లను అభివృద్ధి చేయాలి

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సుబేదారి, జూలై 8 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా అభివృద్ధి చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు డీసీసీబీ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, సిబ్బందికి సూచించారు. సోమవారం నక్కలగుట్టలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో కామన్ సర్వీస్ సెంటర్–ఈ గవర్నెన్స్ సర్వీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పీఏసీఎస్‌లు టెక్నాలజీ అందిపుచ్చుకొని పాన్‌కార్డు, విద్యుత్, నల్లా, గ్యాబ్ బిల్లులు, ఇతర ఆన్‌లైన్ చార్జీలు చెల్లింపు సేవలు కస్టమర్లకు అందించి ఆర్థికంగా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, జనరల్ మేనేజర్ ఉషశ్రీ, డీజీఎం అశోక్, బీఎంలు, సీఈవోలు పాల్గొన్నారు.

ఆలీంపూర్‌లో మాజీ ఎంపీటీసీ మసూద్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజా సేవ అదృష్టంగా భావించాలి

బచ్చన్నపేట, జూలై 8 : ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని ఆలీంపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎండీ మసూద్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షత వహించగా మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు పాల్గొన్నారు. అనంతరం మసూద్‌తో పాటు మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో తమ వంతుగా ప్రజలు సేవ చేసినట్లు తెలిపారు. పార్టీలు వేరైనా ఎలాంటి విమర్శలు, గొడవలు పెట్టుకోలేదన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేశామని చెప్పారు. తమకు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పాకాల కనకయ్య, పొరుపల్లి నర్సింహులు, బీజేపీ యూత్ నాయకులు గంగరబోయిన నర్సింహా లు, కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతీ భాస్కర్, సీనియర్ నాయకులు ఇక్బాల్, నజీర్, మంతపురి రాములు, పరమేశ్, శాంతయ్య, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పాపయ్య, సంపత్, శ్రీనివాస్, భిక్షపతి, శ్రీరాములు, రాజేశ్వర్, ప్రతాపరెడ్డి, మున్నాఫ్, ఎల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు, ఏఎన్ఎంలు వినోద, విజయ, రమాదేవి, స్వప్న, ప్రమీల, మమత, సంపూర్ణ, కారోబార్ మురళి, అనిల్, లక్ష్మి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఏసీపీ నర్సయ్య

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన

చిల్పూరు, జూలై 8 : తమకు అమ్మిన భూమిని పట్టాదారు మరొకరికి విక్రయించి, కోర్టు నోటీసులు పంపడం.. పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరుగకపోవడంతో మనస్తాపంతో మండలంలోని కొండాపూర్‌కు చెందిన మహిళ కుంచం జ్ఞానేశ్వరి(వెంకటలక్ష్మి) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, తమ భూమి పట్టా కాకపోవడానికి, తన భార్య ఆత్మహత్య చేసుకోవడానికి కారణం పట్టాదారు పసునూరి ఇంద్రసేనారెడ్డి ప్రధాన అనుచరుడు, మాజీ ఉప సర్పంచ్ కూరపాటి దేవేందర్‌తో పాటు, మాజీ సర్పంచ్‌లు మారబోయిన ఎల్లయ్య, జోడుముంతల బుచ్చిరాములు, మరో వ్యక్తి పులికాశి రాజయ్యనని మృతురాలి భర్త కార్యవర్థి రాజు ఆరోపించారు. జ్ఞానేశ్వరి మృతదేహాన్ని దేవేందర్ ఇంటి ఎదుట వేసి నిరసన తెలిపారు. ఆదివారం రాత్రి వరకూ న్యాయం చేయక పోవడంతో మృతదేహాన్ని అలానే ఉంచి, నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసుల జోక్యం చేసుకున్నారు. జనగామ రూరల్ రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో వర్ధనపేట ఏసీపీ అంబటి నర్సయ్య సోమవారం చిల్పూరు పోలీస్‌స్టేషన్‌లో మృతురాలికి చెందిన రెండెకరాల భూమితో పాటుగా ఆదనంగా ఒక ఎకరం భూమి, రూ.5లక్షల ఇప్పిస్తామని బాధితులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

అక్రమంగా మట్టి తరలింపు

కొడకండ్ల, జూలై 8 : మండలంలోని బోడోని కుంట తండాలోని చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజు రాత్రి జేబీసీల ద్వారా మట్టి తవ్వకాలు చేపట్టి, టిప్పర్ల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వారి తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. సోమవారం సాయంత్రం స్థానికులు వీడియో తీస్తూ వెళ్లడంతో అక్కడి నుంచి టిప్పర్, జేసీబీలతో నిర్వాహకులు పరారయ్యారు. కాగా, మట్టిని స్థానిక ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తున్నారని అనుకున్నాం కానీ, హైదరాబాద్‌కు తరలించి వ్యాపారం చేస్తున్నారని తెలియడంతో అడ్డుకోవాడానికి వెళ్లగా పారిపోయారని స్థానికులు తెలిపారు.

మట్టిని తలిస్తున్న జేసీబీ, టిప్పర్

దూరవిద్య ఎంఎస్‌డబ్ల్యూ కోర్సు ఫీజు గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, జూలై 8 : కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం అందిస్తున్న టీజీ ఎంఎస్‌డబ్ల్యూ కోర్సు ద్వితీయ సంవత్సరం 2023–24 విద్యార్థులు ఈ నెల 18 వరకు ఫీజు చెల్లించాలని కేంద్రం సంచాలకుడు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తెలిపారు. త్వరలో తరగతులు మొదలు కానున్న దృష్ట్యా విద్యార్థులు కోర్సు ఫీజు (పరీక్ష ఫీజు సహా సంవత్సరం ఫీజు) చెల్లించాలన్నారు. ఎస్బీఐ, యూబీఐ బ్యాంకుల ద్వారా డైరెక్టర్ ఎస్‌డీఎల్‌సీఈ కాకతీయ యూనివర్సిటీ, కేయూ బ్రాంచ్ IFSC code (sbinoo20262) వరంగల్ డీడీ తీయాలన్నారు. మరిన్ని వివరాలకు 0870–2461480, 2461490 సంప్రదించాలని కోరారు.

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, జూలై 8 : సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సైబర్ క్రైమ్స్ విభాగం వారియర్లకు సూచించారు. సోమవారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో సైబర్ విభాగం వారియర్లతో సీపీ సమావేశమయ్యారు. టెక్నాలజీ పెరగడంతో సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి సైబర్ క్రైమ్స్ పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు ఎస్‌వోసీ అనుసరించి బాధితుడికి న్యాయం చేయాలని సీపీ ఆదేశించారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయకుమార్, వర్టికల్స్ ఇన్‌చార్జి ఏసీపీ జనార్దన్‌రెడ్డి, సైబర్ క్రైమ్స్ సీఐ రవి, ఎస్సైలు చరణ్, శివ పాల్గొన్నారు.

స్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బర్రెను కాపాడబోయి బలైపోయాడు..

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

బచ్చన్నపేట, జూలై 8 : బర్రెను కాపాడబోయి కరెంటు షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని నారాయణపూర్‌లో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జంగిటి స్వామి(30) స్థానిక పోతులోని కుంటలో బర్రెను మేపుతుండగా దానికి విద్యుత్ స్తంభం నుంచి ఎల్టీవైర్ తగలి కరెంటు షాక్‌కు గురైంది. గమనించిన స్వామి ఆ బర్రెను కాపాడబోయి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లి పార్వతమ్మ, ఇద్దరు సోదరులు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని బచ్చన్నపేట ఎస్సై సతీశ్ సందర్శించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'జీవో 121ను రద్దు చేయాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 8 : జీవో 121ను రద్దు చేసి, పూర్వపు వీఆర్‌వోలను రెవెన్యూ శాఖలో పునరుద్దరించాలంటూ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి జనగామ జేఏసీ చైర్మన్ పెండెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సోమవారం డివిజన్ కేంద్రంలో జరిగిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు నామాల పరుశరాములు, గుజ్జుల నాగేశ్వర్ రావు, మామిండ్ల ఉప్పలయ్య, గుజ్జుల రవీందర్, టీ యాదగిరి, జీ అంజయ్య, పీ సుధీర్ రెడ్డి, మమత, చింతల నర్సయ్య, బీ శంకర్‌రావు, నరేశ్, రోహిత్ రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి జూలై 8 : మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల కిష్టయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొంరయ్య పలువురు నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కిష్టయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధితులకు రూ.4వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తాడూరి సత్యం, కొయ్యడ యాదగిరి, కాగితాల రాములు, యాదగిరి, లక్ష్మీనారాయణ, నాగరాజు, సుదర్శన్, సత్తయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం

జనగామ(నమస్తే తెలంగాణ), జూలై 8 : జనగామ పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో హాస్టల్ విద్యార్థిని ఔటింగ్‌కు అనుమతించేందుకు యాజమాన్యం నిరాకరించడంతో తలెత్తిన వివాదంలో ఓ విద్యార్థి సంఘం నాయకులు సోమవారం పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం చేశారు. వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న తమ కుమారుడిని బయటకు అనుమతించాలన్న తల్లిదండ్రుల అభ్యర్థనను యాజమాన్యం నిరాకరించి, వారిని మందలించింది. సమాచారం అందుకున్న స్థానిక విద్యార్థి సంఘం నాయకులు కొందరు జోక్యం చేసుకొని యాజమాన్యంతో గొడవకు దిగి, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. యాజమాన్యం ఫిర్యాదుతో పోలీసులు చేరుకుని విద్యార్థి సంఘం నాయకులను అక్కడి నుంచి పంపించారు.

నియోజకవర్గానికి రుణపడి ఉంటాం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 8 : తనకు రాజకీయ జన్మనివ్వడమే కాకుండా, నిత్యం అండా ఉంటున్న నిజయోకవర్గానికి తన కుటుంబమంతా రుణపడి ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కడియం శ్రీహరితోపాటు ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు కడియం చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు నియోజకవర్గ ప్రజలతోనే ఉంటానని అన్నారు. సీఎం సహకారంతో ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాన్నారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో మచ్చలేకుండా, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మరింత పేరు తెచ్చేలా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, రాజేశ్ నాయక్, గుడి వంశీధర్‌రెడ్డి, ఇల్లందుల బేబి శ్రీనివాస్, అన్నం బ్రహ్మారెడ్డి, రడపాక సుదర్శన్, బూర్ల లతా శంకర్, రజాక్ యాదవ్, గుర్రం రాజు, మామిడాల లింగారెడ్డి, తోట సత్యం, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

జఫర్‌గఢ్/చిల్పూరు/రఘునాథపల్లి : ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జఫర్‌గఢ్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు కంపాస్ బాక్స్‌లను అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, కట్టా మనోజ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ

స్టేషన్‌ఘన్‌పూర్ : జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, చిత్రంలో ఎంపీ కడియం కావ్య

కొడారి కనుకయ్య, మాజీ ఏఎంసీ చైర్మెన్ లు అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జరి రాజు, అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, నాయకులు బానోత్ రాజేశ్‌నాయక్, కుల్లా మోహన్‌రావు, ఇల్లందుల శ్రీనివాస్, పెద్దిరెడ్డి, యాదగిరి, మొగిలిపాక నర్సింగం, కుక్కల సారంగం, ఎండీ ముజీబ్, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి పాల్గొన్నారు. చిల్పూరులోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు అధ్యక్షతన